RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com


తెలంగాణ | ఎడిటర్ : చెరుకు ఉపేందర్ | బుధవారం | 13 -03 - 2024
సంపుటి: 1 | సంచిక : 293 | పేజీలు : 4 | వెల : 5/-

## 20 వేల మంది రైతులకు లబ్ధి



4లో

# మహిళలకు వరాలు



హైదరాబాద్, - ప్రభాతసూర్యుడు : సచివాలయంలో తెలంగాణ కేబినెట్ సమావేశం ముగిసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం కొనసాగుతుంది. లోక్ సభ ఎన్నికల షెడ్యూల్ రానుందనే ప్రచారం నేపథ్యంలో కేబినెట్ భేటీ కానుండడం ప్రాధాన్యత సంతరిం చుకుంది. మరోవైపు.. మహిళలకు వడ్డీలేని రుణాలతో పాటు, మహాలక్ష్మి పథకం కింద రూ.2500 ఆర్థిక సహాయంపై చర్చించే అవకాశ ముంది. అంతేకాకుండా.. కేబినెట్ భేటీలో గవర్నర్ కోటా ఎమ్మె?ల్సీలను ఖరారుచేసే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై కూడా కేబినెట్ చర్చిం చనుంది. 2008 డీఎస్సీ అభ్యర్థులకు కూడా మంత్రి వర్గం గుడ్ న్యూస్ చెప్పే అవకాశముంది. మరోవైపు.. బీసీ కార్పొరేషన్ల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదంపై చర్చించనుంది. పార్లమెం ట్ ఎన్నికల ముందు కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశమున్న ట్లుగా కనిపి స్తోంది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన మంగళవారం నాడు క్యాబినెట్ భేటీ జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయా లకు సీఎం రేవంత్, మంత్రులు అమోదం తెలిపారు. ఈ భేటికి సంబంధించిన వివరాలను మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి , శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ మీడియాకు తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు. పార్టీలకు అతీతంగా పేదవారికి ఇందిరమ్మ

మిగతా 2వ పేజీలో...

# ఒకటి, రెండు రోజుల్లో జాబితాలు




న్యూఢిల్లీ - ప్రభాతసూర్యుడు : జాతీయ పార్టీలు బీజేపీ, కాంగ్రెస్ ఒకేరోజు లోక్‌సభ ఎన్నికల కోసం అభ్యర్థుల రెండో జాబితా కోసం కసరత్తు చేశాయి. కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ (సీఈసీ) సమావేశంలో 6 రాష్ట్రాల్లోని 62 స్థానాల్లో లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి చర్చించగా, అందులో దాదాపు 40 సీట్లకు ఆమోదం లభించింది. ఒకట్రెండు రోజుల్లో అభ్యర్థుల రెండో జాబితా వెలువడే అవకాశం ఉంది. ఈ సమావేశానికి కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, మాజీ అధ్యక్షురాలు సోని యా గాంధీతో పాటు సీఈసీలోని పలువురు నేతలు, ఆయా రాష్ట్రాల ఇన్‌చార్జులు, సీని యర్ నేతలు హాజరయ్యారు. సమావేశంలో రాజస్థాన్‌లోని 13, మధ్యప్రదేశ్‌లోని 16, ఉ త్తరాఖండ్‌లోని 5, గుజరాత్‌లోని 14, అస్సాంలోని 13, కేంద్ర పాలిత ప్రాంతమైన డామన్ డయ్యూలోని ఒక సీటుపై చర్చిం చారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఏ రాష్ట్రం పైనా చర్చ జరగలేదు. ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన స్క్రీనింగ్ కమిటీ సమావేశం కూడా జరిగిందని, అక్కడి నుంచి జాబితా సీఈసీకి రాగానే ఆ రాష్ట్రంలోని అభ్యర్థుల ఎంపిక కూడా జరుగుతుందని పార్టీ వర్గాలు తెలిపాయి. తదుపరి సమావేశం మార్చి 15న జరిగే అవకాశం ఉంది.రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ కుమారుడు వైభవ్ గెహ్లాట్, మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కమల్ నాథ్ కుమారుడు నకుల్ నాథ్ పేర్లు ఈ జాబితాలో కనిపించవచ్చు. రాజస్థాన్‌లోని జలోర్-సిరోహి స్థానం

మిగతా 2వ పేజీలో...

# ధరణి పోర్టల్ అక్రమాల పుట్ట



హైదరాబాద్, - ప్రభాతసూర్యుడు : తెలంగాణ రాష్ట్రంలోని నిషేధిత భూముల కేటాయింపునకు సంబంధించి ధరణి కమిటీ కీలక వ్యాఖ్యలు చేసింది. గత ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించిన కేటీఆర్‌పై సంచలన ఆరోపణలను కమిటీ చేసింది. సోమవారం ధరణి కమిటీ సభ్యులు మీడియాతో మాట్లాడుతూ కీలక విషయాలను వెల్లడించారు. భూ హక్కుల విషయంలో 2014 వరకు అందరికీ సమాన న్యాయం ఉ ఒడేదన్న ధరణి కమిటీ.. ధరణి వల్ల 2015 తరువాత రైతుల భూ హక్కులను కోల్పోయారని పేర్కొంది.గత ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను అస్తవ్యస్థం చేసిందని ఆరోపించిన ఈ కమిటీ.. బీఆర్ఎస్ తీసుకున్న నిర్ణయాల వల్ల రైతులకు తీవ్ర ఇబ్బంది కలిగినట్టు వెల్లడించింది. కోటి 35 లక్షల వ్యవసాయ భూమిని చెరసాలలో పెట్టారని ఆరోపించింది. నిషేధిత జాబితాలో ఉన్న

మిగతా 3వ పేజీలో...



## టీ సేఫ్ యాప్ ప్రారంభం

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టీ సేఫ్ అనే యాప్ ను ఆవిష్కరిం చారు. మహిళల ప్రయా ణ భద్రత కోసం ఈ యాప్‌ను రూపొందించి నట్లుగా సీఎం చెప్పారు.

4లో

# మోదీ మరోసారి!

- దక్షిణాదిలో పర్యటించనున్న ప్రధాని
- 15 నుంచి నాలుగు రోజుల టూర్



హైదరాబాద్, - ప్రభాతసూర్యుడు : లోక్ సభ ఎన్నికల్లో 410కి పైగా సీట్లలో విజయం సాధించాలని లక్ష్యంగా పెట్టు కున్న బీజేపీ అందుకు కార్యాచరణ ప్రారంభించింది. ఎన్డీయే కూటమిలోని పాత మిత్రులను తిరిగి చేర్చుకోవంతో పాటు వాళ్ల సాయంతో దక్షిణాది రాష్ట్రాల్లో పాగా వేయాలని భావిస్తోంది. ఇక దక్షిణ భారతంలో ఒక్క కర్ణాటక మినహా మిగి లిన రాష్ట్రాల్లో పెద్దగా బలం లేకపోవ డం.. విజయాలను రుచి

మిగతా 3వ పేజీలో...



## కుప్పకూలిన 'తేజస్' యుద్ధ విమానం

జైపూర్, - ప్రభాతసూర్యుడు : భారత వాయుసేనకు (ఎంఈ) చెందిన యుద్ధ విమానం 'తేజస్' కుప్పకూలిన ఘటన రాజస్థాన్ లోని జైసల్మేర్ లో జరిగింది. శిక్షణా కార్యకలాపాల సమయంలోనే ఈ ప్రమాదం జరిగినట్లు అధికారులు తెలిపారు. ఓ హోటల్ కాంప్లెక్స్ సమీపంలో కూలిపోగా.. వెంటనే మంటలు చెలరేగగా.. అగ్నిమాపక సిబ్బంది తగు చర్యలు చేపట్టారు. అప్రమత్తమైన పైలట్ పారాచూట్ సాయంతో ముందుగానే

మిగతా 3వ పేజీలో...

# నమ్ముకున్న నేతలకు అండగా ఉండాలి



కరీంనగర్ - ప్రభాతసూర్యుడు : పార్లమెంటు ఎన్నికల ప్రచారానికి నేటినుంచి శ్రీకారం చుట్టారు కేసీఆర్. దీనికోసం ప్రచారానికి సన్నద్ధం అవుతుంది. బీఆర్ఎస్‌కి సెంటిమెంట్‌గా కొనసాగుతున్న కరీంనగర్ కేంద్రంగా ఎన్నికల శంఖారావాన్ని పూరిస్తున్నారు బీఆర్ఎస్ బాస్ కేసీఆర్ . ఇవాళ కరీంనగర్‌లో జరిగే కధనభేరి సభకి హాజర-య్యారు కేసీఆర్. పదవుల కోసం పార్టీలు మారే వారికోసం ఆందోళన చెందాల్సిన అవసరం లేదని బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు. కొందరు నేతలు అధికారం ఎక్కడ ఉంటే అక్కడకు వెళ్లేందుకు ప్రయత్నిస్తుంటారని, అలాంటి వారిని చూసి పార్టీని నమ్ముకున్న నేతలు ఆత్మ విశ్వాసం కోల్పోవద్దని సూచించారు. పార్లమెంటు ఎన్నికల సన్నద్ధతలో భాగంగా నియోజకవర్గాల వారీగా భేటీలు నిర్వహిస్తున్న కేసీఆర్.. .చెరువు నిండినపుడు కప్పలు చేరినట్లు, అధికారం ఉన్న చోటకు వలసలు సహజమని ఈ సందర్భంగా కేసీఆర్ పేర్కొన్నారు. కొందరు నేతలు ఇతర పార్టీల్లోకి వెళ్లడం బీఆర్ఎస్‌కే మేలు చేస్తుందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోపే ప్రజా వ్యతిరేకతను మూటగట్టు కుందన్నారు. ప్రజలు బీఆర్ఎస్ పార్టీని కోరుకుం టున్నారని, అన్ని స్థాయిల్లో పార్టీ నేతలు

మిగతా 2వ పేజీలో...

# కాంగ్రెస్ అవినీతి, కుంభకోణాల పార్టీ

- కాంగ్రెస్ పార్టీ దేశంలో 12 లక్షల కోట్ల అవినీతికి పాల్పడింది
- సీఎం రేవంత్ రెడ్డికి దమ్ముంటే మేం చెప్పేది అవాస్తవమని చెప్పాలి
- తెలంగాణా సిఎం రేవంత్‌కు సవాలు విసిరిన అమిత్ షా
- సీఏఏను అమలు చేసి పాక్, బంగ్లాదేశ్ శరణార్థులకు న్యాయం చేశాం
- ఇండియా కూటమి కేవలం కుటుంబ పార్టీల కూటమి



హైదరాబాద్ – ప్రభాతసూర్యుడు : కాంగ్రెస్ అవినీతి, కుంభకోణాల పార్టీ అని కేంద్రమంత్రి అమిత్ షా ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ దేశంలో 12 లక్షల కోట్ల అవినీతికి పాల్పడిందని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డికి దమ్ముంటే మేం చెప్పేది అవాస్తవమని చెప్పాలని సవాలు విసిరారు. హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన బీజేపీ బూత్ అధ్యక్షుల విజయ సంకల్ప సమ్మేళనంలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా పాల్గొని బీజేపీ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. అసెంబ్లీ ఎన్నికల సమ-యంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు ఎప్పుడు అమలు చేస్తారో కాంగ్రెస్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.సీఎం రేవంత్ రెడ్డి

మిగతా 2వ పేజీలో...



## ఫోన్ ట్యాపింగ్ కేసులో డీఎస్పీ ప్రణీత్ రావు అరెస్ట్

### నాటి ఇంటెలిజెన్స్ చీఫ్‌కు నోటీసులు ఇచ్చే చాన్స్

హైదరాబాద్, - ప్రభాతసూర్యుడు : మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావ్ ను సిరిసిల్ల జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్ లో పంజాగుట్ట పోలీసులు అరెస్ట్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతిపక్ష నేతల ఫోన్ల కాల్స్ ను ట్యాప్ చేశారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రణీత్‌రావ్‌ను అడిషనల్ ఎస్పీ రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అతనిపై ఐపీసీ 409,427,201 సహా ఐటీ ఆక్ట్ సెక్షన్ 65,66,70

మిగతా 4వ పేజీలో...

## యాదాద్రిలోల్లి మాములు...

- రాజకీయంగా దుమారం
- ప్రతిపక్షాలు విమర్శల పర్వం

2లో

## ఆ మూడు సీట్లపై వార్

- కాంగ్రెస్‌లో అంతర్గత పోరు..
- ఎంపీ సీటు కోసం ఆరాటం

3లో

## ఎన్నికల కోడ్‌కు తూట్లు

- కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్..
- నిబంధనలకు విరుద్ధంగా శంకుస్థాపనలు

3లో

## కారు పార్టీ... బేజారు..

- ఒక్కొక్కరు పార్టీకి గుడ్‌బై
- ఉన్నవాళ్లు పోటీకి నై

4లో

RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

## రాజేంద్రనగర్‌లో కత్తి పోట్ల కలకలం



రంగారెడ్డి - ప్రభాతసూర్యుడు : రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లో మంగళవారం తెల్లవారుజామున నితీష్ అనే యువకుడి పై కత్తులతో దాడి జరిగింది. దుండగులు విచక్షణారహితంగా నితీష్ పై కత్తితో దాడి చేసారు. అత్తాపూర్ పోలీస్ స్టేషన్ కు కూత వేటు దూరంలో ఎన్ యం గూడ చౌరస్తా లో ఘటన జరిగింది. కత్తి పోట్లకు గురైన నితీష్ ను హుటాహుటిన ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. అతడి పరిస్థితి విషమంగా వుంది. కత్తిపోట్లకు గురైన వ్యక్తి స్టార్ హోటల్ రెస్టారెంట్ లో వెయిటర్ గా పని చేస్తున్నట్లు గుర్తించారు. అత్తాపూర్ పోలీసులు సిసి టీవీ ఫుటేజ్ ను పరిశీలిస్తున్నారు.

# యాదాద్రిలొల్లి మాములుగా లేదుగా...

నల్గొండ, - ప్రభాతసూర్యుడు : ఉదయం నుంచి ఒకటే దుమారం.. మీడియాలో ఒకటే చర్చ.. ఉప ముఖ్యమంత్రి, దళిత నాయకుడు మల్లు భట్టి విక్రమార్కను కింద కూర్చోబెట్టారు.. బీసీ సామాజిక వర్గానికి చెందిన మంత్రి కొండా సురేఖను అవమానించారు. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మరో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఇంకో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పైన కూర్చున్నారు.. ఇంతకు మించిన దారుణం ఉంటుందా.. దళితులను ఈ స్థాయిలో చిన్నచూపు చూస్తున్నారు.. బీసీలను అణగదొక్కుతున్నారు. చివరికి ప్రభుత్వ ప్రకటనల్లోనూ రేవంత్ రెడ్డి ఫోటో మాత్రమే వేస్తున్నారు.. ఇక ఎమ్మెల్సీ కవిత అయితే రేవంత్ క్షమాపణ చెప్పాలని.. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అయితే ఇది దళితులకు జరిగిన అన్యాయమని? ఇలా రకరకాల విశ్లేషణలు.. వాదనలు.. ఇంతకీ ఇందులో ఎవరి వాదన కరెక్టు? ఎవరి విశ్లేషణ కరెక్టు? చిటుక్కుమన్నా.. వెంటనే అది వ్యాపిస్తోంది. అది నిజమో? అబద్ధమో అనవసరం? ఎంతవరకు సర్క్యులేట్ అయ్యిందనేదే ముఖ్యం.. సోమవారం కూడా అదే జరిగింది.. యాదగిరిగుట్టలో పూజల కోసం సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆయన సతీమణి గీత, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు సురేఖ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి వెళ్లారు. అక్కడి పూజల్లో పాల్గొన్నారు. ఇంతవరకు ఉంటే బాగానే ఉండేది. కానీ అక్కడ జరిగిన పూజల్లో ముఖ్యమంత్రి, ఆయన సతీమణి, మరో ఇద్దరు రెడ్డి మంత్రులు పక్క పక్కన కుర్చీల్లో కూర్చున్నారు. ఇటు సురేఖ, అటు విక్రమార్క కింద కూర్చున్నారు.. ఇలా ఎందుకు జరిగిందనేదానికి కాంగ్రెస్ పార్టీ సమాధానం చెప్పాలని కవిత నుంచి ప్రవీణ్ కుమార్ దాకా డిమాండ్ చేస్తున్నారు. గుడి కాబట్టి అందరూ సమానమే కదా, అలాంటప్పుడు కొందరు కుర్చీలో ఎందుకు కూర్చోవాలి? ఇంకా కొందరు కింద ఎందుకు కూర్చోవాలి అనేది వారి ప్రధాన ఆరోపణ. వారు చేస్తున్న ఆరోపణకు తగ్గట్టుగానే అక్కడ సన్నివేశం కూడా ఉంది. సో తొలిసారిగా కాంగ్రెస్ పార్టీ సమాధానం చెప్పుకోవాల్సి వచ్చింది. వాస్తవానికి ఏదైనా గుడికి ప్రభుత్వ ప్రముఖులు వెళ్లినప్పుడు అక్కడి ఆలయం మర్యాదలతో దర్శనం కల్పిస్తారు. ఇది ఎప్పటినుంచో కొనసాగుతూనే ఉంది. అక్కడిదాకా ఎందుకు అప్పట్లో భద్రాచలం రాములవారికి కళ్యాణం సమయంలో ముఖ్యమంత్రి మనవడు తన చేతులతో తలంబ్రాలు సమర్పించాడు. దానిని ప్రతిపక్షాలు ఆక్షేపించినప్పటికీ అప్పటి అధికార ప్రభుత్వం లెక్క పెట్టలేదు. అయితే సోమవారం యాదగిరి గుట్ట లో జరిగిన ఘటనలో ఎవరిది తప్పు? ఎవరిది ఒప్పు? అనేది పక్కన పెడితే కాంగ్రెస్ ఇరుకున పడింది. కుర్చీల్లో కూర్చోవడం ద్వారా రెడ్డి అనే వాదాన్ని సోషల్ మీడియా వేదికగా గులాబి శ్రేణులు సర్క్యులేట్ చేస్తున్నారు.. అయితే దీనికి ఇంతవరకు కాంగ్రెస్ సోషల్ మీడియా సమాధానం చెప్పలేదు. మరోవైపు కింద కూర్చోవడం వారికి ఇష్టమైనప్పుడు.. మధ్యలో మీ నస ఏంటని గులాబీ శ్రేణులకు కొంతమంది నెటిజన్లు కౌంటర్ ఇస్తున్నారు. అంతకుముందు భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీ పక్కన భట్టి కూర్చున్నారు. ఆ సమయంలో కింద కోమటిరెడ్డి వెంకట రెడ్డి కూర్చున్నారు. మరి అప్పుడు రెడ్డి సామ్యం మీకుగుర్తుకు రాలేదా అని కొంత మంది కాంగ్రెస్ నాయకులు కౌంటర్ ఇస్తున్నారు. మొత్తానికి సోమవారం గుట్టలో జరిగిన ఉదంతాన్ని భారత రాష్ట్ర సమితి నాయకులు ప్రచారం చేస్తున్నారు.



## ఆత్మ గౌరవాన్ని చంపుకోను

### కావాలనే చిన్న స్టూల్ పై కూర్చున్నా

- ఎవరికీ తలవంచే వాడిని కాను
- క్లారిటీ ఇచ్చిన డిప్యూటీ సీఎం భట్టి

స్టేట్ బ్యూరో - ప్రభాత సూర్యుడు : యాదాద్రి వివాదంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పందించారు. తాను కావాలనే చిన్నస్టూల్ పైన కూర్చున్నానని తెలిపారు. ఎవరో పక్కన కూర్చోబెడితే కూర్చునే వాడిని కాదని, ఎవరికీ తలవంచనని పేర్కొన్నారు. కావాలనే తాను చిన్న స్టూల్ పై కూర్చున్న ఫోటోను ట్రోల్ చేస్తున్నారని ప్రతిపక్షాలపైన ధ్వజమెత్తారు. డిప్యూటీ సీఎంగా తనకు అన్ని విధాలుగా సముచిత గౌరవం దక్కుతుందని స్పష్టం చేశారు. ఆత్మగౌరవాన్ని చంపుకునే మనస్తత్వం తనది కాదని తేల్చిచెప్పారు.

అయితే యాదాద్రిలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి చిన్న స్టూల్ పై కూర్చోవడంపై బీఆర్ఎస్ నేతలు సహా ఇతర పార్టీల లీడర్లు భట్టిని అవమానించారని కాంగ్రెస్ పార్టీపై ఫైర్ అయిన విషయం తెలిసిందే. దీనిపైన భట్టి ఈ విధంగా క్లారిటీ ఇచ్చారు.



## పెట్టుబడులు పోతున్నాయి

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన



హైదరాబాద్ - ప్రభాతసూర్యుడు : తెలంగాణ రాష్ట్రం నుంచి పెట్టుబడులు తరలిపోతుండటంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. కేన్స్ కంపెనీ గుజరాత్‌కు తరలిపోతున్నట్టు వార్తలు వస్తున్నాయని, ఆ కంపెనీ పెట్టుబడులను ఇక్కడే కొనసాగించేలా రాష్ట్రం ఒప్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన తన అధికారిక ఎక్స్ (ట్వీ) హ్యాండిల్‌లో ఒక పోస్టు పెట్టారు. కేన్స్ కంపెనీ గుజరాత్‌కు తరలిపోతున్నట్టు ఓ ఆంగ్ల పత్రికలో వచ్చిన వార్త క్లిప్పింగ్ ఆయన షేర్ చేశారు. రాష్ట్రం నుంచి పెట్టుబడులు తరలిపోతున్నాయి. రాష్ట్రానికి పెట్టుబడులు తెచ్చేందుకు మేం చేసిన కృషి నిష్ఫలం అవుతున్నది. కేన్స్ కంపెనీ గుజరాత్‌కు వెళ్లిపోతున్నట్లు వార్తలు వస్తునాయి. ఎంతో ప్రయత్నించి కేన్స్ కర్ణాటక నుంచి తెలంగాణకు వచ్చేలా కన్విన్స్ చేశాం. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేలా ఆ కంపెనీని ఒప్పించాం. ఫాక్స్‌కాన్ దగ్గరలో ల్యాండ్ కావాలంటే 10 రోజుల్లోనే భూమి కేటాయించాం. కేన్స్ కంపెనీ వస్తే సెమీకండక్టర్ రంగంలో ఎంతో పురోగతి ఉంటుంది. పెట్టుబడులు ఇక్కడే కొనసాగించేలా కేన్స్ కంపెనీని రాష్ట్రం ఒప్పించాలి' అని కేటీఆర్ డిమాండ్ చేశారు.

## భట్టి విక్రమార్కను అవమానించడం దురాహంకార చర్య

### బిఆర్ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు నల్లోల పాండు



అబ్దుల్లాపూర్ మెట్ - ప్రభాత సూర్యుడు : సాక్షాత్తు యాదాద్రి లక్ష్మీనరసింహుని సాక్షిగా దళిత ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కింద కూర్చోబెట్టి అవమానించడం అత్యంత హేయమైన చర్య అని అబ్దుల్లాపూర్ మెట్ మండలం బిఆర్ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు నల్లోల పాండు పేర్కొన్నారు. ప్రభుత్వ అధికారిక కార్యక్రమంలో కనీసం ప్రోటోకాల్ పాటించకుండా, రెడ్డి సామాజిక వర్గానికి చెందిన మంత్రులు పైన కూర్చోబెట్టి, కుల వివక్ష తోనే దళిత ఉప ముఖ్యమంత్రిని కింద కూర్చోబెట్టారని విమర్శించారు. ఆనాడు ఫోటో వెయ్యకుండా అవమానించారని, నేడు కుర్చీ వేయకుండా అవమానించారని, దళిత బిడ్డ కాబట్టే రోజుకో రకంగా అవమానిస్తూ హేళన చేస్తున్నరని ఆవేదన వ్యక్తం చేశారు. దళితుల కోసం ఎన్నో చేస్తున్నామని గొప్పలు చెప్పే కాంగ్రెస్ ప్రభుత్వం దళితులకు ఇచ్చే గౌరవం ఇదేనా అని ప్రశ్నించారు. ప్రజా పాలనలో ఉన్నత కులాలకు చెందిన మంత్రులకు పైన, నిమ్న కులాలకు చెందిన మంత్రులను నేలపై కూర్చోబెట్టడం ఎంతవరకు సమంజసమని, ఇందిరమ్మ రాజ్యంలో దళితులకు జరిగే సామాజిక న్యాయం ఇదేనా దుయ్యబట్టారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం దళిత ఉప ముఖ్యమంత్రిని అవమానపరిచిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో అన్ని దళిత సంఘాలతో కలిసి రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.



## కాంగ్రెస్ అవినీతి, కుంభకోణాల పార్టీ

మొదటిపేజీ తరువాయి..

మజ్లిస్ పార్టీకి ఆప్తమిత్రుడు అని అమిత్ షా అన్నారు. అందుకే అక్బరుద్దీన్ ఓవైసీని ప్రొటెం స్పీకర్‌ను చేశారని ఆరోపించారు. సీఏఏను అమలు చేసి పాక్, బంగ్లాదేశ్ శరణార్థులకు న్యాయం చేశామని తెలిపారు. సీఏఏను కాంగ్రెస్,మజ్లిస్ వ్యతిరేకిస్తున్నాయని అన్నారు. సీఏఏ అమలుతో ముస్లింల పౌరసత్వం రద్దవుతుందని దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. మోదీ మరోసారి ప్రధాని కావాలని, బీజేపీ 400 సీట్లు గెలవాలని ఆకాంక్షించారు. తెలంగాణలో 12కంటే ఎక్కువ సీట్లు గెలవాలని సూచించారు. ఇందుకోసం కార్యకర్తలతో ప్రతిజ్ఞ చేయించారు. తెలంగాణలో 12పార్లమెంట్ సీట్లు గెలుస్తామన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం ఒక్కటేకాంగ్రెస్, బీఆర్ఎస్ కుంభకోణాల లిస్ట్ ను అమిత్ షా చదివి వినిపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మొదటి స్పీకర్‌ను ఎంఐఎం నేతను చేసిందన్నారు. తెలంగాణ ప్రజలకు మేలు చేయదన్నారు. కాంగ్రెస్ పార్టీ 2జీ, కామన్ వెల్త్ గేమ్స్‌తో పాటు అనేక రంగాల్లో అవినీతికి పాల్పడిందన్నారు. లేదంటే రేవంత్ రెడ్డి దీనిపై సమాధానం చెప్పాలన్నారు. భ్రష్టాచార్ రాష్ట్ర సమితి టీఆర్ఎస్ పార్టీ బీఆర్ఎస్ రాష్ట్రంలో అనేక అవినీతి కి పాల్పడిందన్నారు. మోదీ పాలనపై విపక్షాలు 50పైసల అవినీతి ఆరోపణలు చేయలేవన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదవారిని మరింత పేదవాడిని చేసిందని విమర్శించారు. మోదీ ఇచ్చిన అన్ని గ్యారెంటీ లను అమలు చేశామన్నారు. కాంగ్రెస్ హయాంలో రోజు పాకిస్థాన్ నుంచి మిలిటెంట్‌లు చొరబడేవారు.. కానీ గత పదేళ్లుగా రెండు సార్లు దేశంలో చొరబడలేదన్నారు. పేలుళ్ళకు పాల్పడితే పాకిస్థాన్‌లోకి చొచ్చుకు వెళ్లి బుద్ధి చెప్పామన్నారు. సీఏఏ చట్టంతో ఏ ఒక్క దేశ పౌరుడి పౌరసత్వం పోదన్నారు. పౌరసత్వం ఇచ్చే చట్టం కానీ.. తీసేసే చట్టం కాదుఓవైసీ, ఖర్గేలు అబద్దాలు ప్రచారం చేస్తున్నారన్నారు. తెలంగాణాలో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపడుతున్న ప్రాజెక్టులను ప్రజలకు వివరించాలని డిమాండ్ చేసారు. ఇండియా కూటమి కేవలం కుటుంబ పార్టీల కూటమిఅని,దేశం మొత్తం అభివృద్ధి చెందేందుకు మోదీ ప్రయత్నం చేస్తున్నారన్నారు. గతంలో ఎవరూ చేయలేని చంద్రుడి దక్షిణ ధృవంపై మనదేశం ల్యాండర్ దిగిందన్నారు. విజయం సాధించే వరకు ఏ బీజేపీ కార్యకర్త విశ్రమించకూడదని అమిత్ షా పిలుపు నిచ్చారు.

## నమ్ముకున్న నేతలకు అండగా ఉండాలి

మొదటిపేజీ తరువాయి..

సమన్వయంతో పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు. కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా వినోద్ కుమార్ పేరు ప్రకటించారు కేసీఆర్. పార్లమెంట్ ఎన్నికలకు ముందు మొట్టమొదటి ఎన్నికల సభ కావడంతో కేసీఆర్ ప్రసంగంపైనా ఆసక్తి నెలకొంది. కదనభేరి సభకోసం ఇప్పటికే కరీంనగర్‌ను జెండాలు, బ్యానర్లతో గులాబీమయం చేశారు పార్టీ శ్రేణులు. మొత్తానికి నేటినుంచి తెలంగాణలో ఎన్నికల వేడి మొదలుకానుంది. ఇప్పటికే బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా వినోద్ కుమార్ పేరు ప్రకటించారు. మొట్టమొదటి ఎన్నికల సభ కావడంతో కేసీఆర్ ప్రసంగంపైనా ఆసక్తి నెలకొంది. ఇప్పటికే పలు ప్రాంతాలలో నీటి ఎద్దడితో రైతులు బాధపడుతున్నారు. ఈ అంశాన్ని కేసీఆర్ ప్రధానంగా ప్రస్తావించే అవకాశం ఉంది. అదే



విధంగా సీఎం రేవంత్ రెడ్డి కూడా బీఆర్ఎస్ నేతల తీరుపైనా తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ఈ సభ ద్వారా రేవంత్ రెడ్డికి కౌంటర్ ఇవ్వనున్నారు కేసీఆర్. బహిరంగ సభని సక్సెస్ చేసి తమ సత్తాని చాటేందుకు బీఆర్ఎస్ నేతలు దృష్టి పెట్టారు. ఇప్పటికే నగరం అంతా గులాబీ జెండాలతో నింపేశారు. భా రీ కటౌట్లు హోర్డింగ్‌లు ఏర్పాటు చేశారు. ఈ సభలో కేసీఆర్ ప్రసంగం సాగు, త్రాగునీరుపై ఉంటుందని ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్ చెబుతున్నారు. మొత్తానికి కరీంనగర్ నుంచే ఎన్నికల వేడి మొదలుకానుంది.

## మహిళలకు వరాలు

మొదటిపేజీ తరువాయి..

ఇండ్లు. మొదటి విడతలో 22,500 కోట్ల రూపాయలతో 4,50,000 ఇండ్లు. తెల్ల రేషన్ కార్డులకు ఆమోదం. కొత్తగా 14 బీసీ కులాలకు కార్పొరేషన్ల ఏర్పాటు. మహిళ సంఘాలు చేసిన వస్తువుల బ్రాండింగ్ కోసం చుట్టూ 30 ఎకరాల స్థలం. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన ఇరిగేషన్ అవకతవకలపై విచారణ కోసం జస్టిస్ పినాకిని చంద్ర ఘోష్‌తో కమిటీ. వంద రోజుల్లో ఇరిగేషన్‌పై విచారణ జరిపించాలని క్యాబినెట్‌లో నిర్ణయం. ముదిరాజ్, యాదవ కుర్మ, లింగాయత్, పద్మశాలి, పెరక, బలిజ, రెడ్డి, వైశ్య, మాదిగ, మాదిగ ఉపకులాల, మాల, మాల ఉపకులాలు, ఏకలవ్య, బంజారా, ఆదివాసీల కోసం ప్రత్యేక కార్పొరేషన్ల ఏర్పాటు. గీత కార్మికుల భద్రత కోసం ప్రత్యేక చర్యలు. 2008 డీఎస్సీ అభ్యర్థులకు మినిమం పే స్కేల్ ఇచ్చి ఉద్యోగాలు కల్పించాలని నిర్ణయం. వేసవిలో తాగునీటి కోసం ఇబ్బంది లేకుండా జాగ్రత్త తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మహిళా సాధికారత కోసం 15 అంశాలతో ప్రత్యేక కార్యక్రమం కోసం క్యాబినెట్ నిర్ణయం తీసుకుందని మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ తెలిపారు. కేబినెట్ భేటీ అనంతరం మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మీడియాతో ఏమన్నారంటే.. ముఖ్యమంత్రి, మంత్రులందరం ఒక టీమ్ గా పని చేస్తున్నాం. ఇకనైనా బీఆర్ఎస్ నేతలు ప్రతిపక్ష పాత్ర పోషించాలిగులాబీ నేతలు రోజూ ప్రభుత్వంపై విమర్శలు చేస్తే ఊరుకోం. వారు మాట్లాడకపోతే మేము ఆర్థిక క్రమశిక్షణతో ఉంటాంకేసీఅర్ లక్ష అబద్ధాలు చెప్పాడని మంత్రి కోమటి రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.



## ఒకటి, రెండు రోజుల్లో జాబితాలు

మొదటిపేజీ తరువాయి..

నుంచి వైభవ్ గెహ్లాట్ పేరు ఆమోదం పొందిందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. కాగా, బీజేపీని వీడి కాంగ్రెస్‌లో చేరిన రాహుల్ కశ్వాన్ ప్రస్తుత పార్లమెంట్ నియోజకవర్గం చురు నుంచి ఎన్నికల్లో పోటీ చేయనున్నారు. టోంక్ సవాయ్ మాధోపూర్ నుంచి హరీశ్ మీనాను అభ్యర్థిగా బరిలోకి దింపే అవకాశాలున్నాయి. అశోక్ గెహ్లాట్, సచిన్ పైలట్, జితేంద్ర సింగ్, దిగ్విజయ్ సింగ్, కమల్‌నాథ్‌లు లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయడం లేదని తెలిసింది. కాంగ్రెస్ విడుదల చేసిన 39 మంది అభ్యర్థుల తొలి జాబితాలో రాహుల్ గాంధీ కేరళలోని వాయనాడ్ నుంచి మరోసారి పోటీ చేస్తున్నట్టు ప్రకటించారు. అయితే అమేథీ నుంచి కూడా మళ్లీ పోటీ చేస్తారా లేదా అన్న విషయంపై ఇంకా ఎలాంటి స్పష్టత రాలేదు. ఇదిలా ఉంటే రాహుల్ గాంధీ అమేథీ నుంచి, ప్రియాంక గాంధీ వాద్రా రాయ్ బరేలీ నుంచి పోటీ చేయాలని ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ కమిటీకి చెందిన కొందరు నేతలు అధిష్టానాన్ని కోరుతున్నారు. భారతీయ జనతా పార్టీ (బీజేపీ) కేంద్ర ఎన్నికల కమిటీ రెండో సమావేశంలో 100కు పైగా సీట్ల కోసం మేధోమథనం చేసింది. అభ్యర్థుల రెండో జాబితా దాదాపు ఖరారైంది. ప్రధాని మోదీ సమక్షంలో మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్, కర్ణాటక, బీహార్, హిమాచల్‌తో పాటు తెలంగాణలోని మిగతా 8 స్థానాలపై చర్చ జరిగింది. అదే సమయంలో బీహార్, తమిళనాడు, ఒడిశా, ఆంధ్రప్రదేశ్‌లో పొత్తుకు సంబంధించి చర్చలు జరుగుతున్నందున అక్కడ అభ్యర్థుల జాబితా ఆలస్యమయ్యే అవకాశం ఉంది. బీహార్‌లో జేడీ(యూ), లోక్ జనశక్తి పార్టీ (రామ్‌విలాస్ వర్గం) సహా ఇతర చిన్న పార్టీలు, తమిళనాడులో ఏఐఏడీఎంకే, ఒడిశాలో బీజేడీతో కుదిరిన పొత్తుల్లో ఇంకా సీట్ల సర్దుబాటు ఖరారు కాలేదు. ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం, జనసేన పార్టీలతో పొత్తులు, సీట్ల సంఖ్యపై స్పష్టత వచ్చినప్పటికీ.. ఏయే సీట్లలో ఎవరెవరు పోటీ చేస్తారన్నది ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. అందుకే ఈ రాష్ట్రాల్లో అభ్యర్థుల ఎంపికపై చర్చ జరగలేదు. చర్చించిన రాష్ట్రాల్లో గుజరాత్‌లోని మిగిలిన 11 సీట్లు ఉండగా.. వాటిలో 7 స్థానాలపై ఏకాభిప్రాయం కుదిరింది. మధ్యప్రదేశ్‌లోని మిగిలిన 5 సీట్లపై చర్చ పూర్తయింది, వాటిలో 4 సీట్లపై ఏకాభిప్రాయం కుదిరినట్టు తెలుస్తోంది. మహారాష్ట్రలో 25, తెలంగాణలో 8, కర్ణాటకలోని మొత్తం 28 స్థానాల్లో అభ్యర్థుల పేర్లపై మేధోమథనం జరిగింది. అయితే కర్ణాటకలో జేడీ(ఎస్)కు 3 సీట్లు ఇవ్వనున్నట్టు తెలిసింది. హిమాచల్‌లోని మొత్తం 4 సీట్లపై చర్చ పూర్తయింది. తెలంగాణలో చర్చించిన 8 సీట్లలో 7 సీట్లపై ఏకాభిప్రాయం కుదిరినట్టు తెలుస్తోంది. వాటిలో ఆదివారం పార్టీలో చేరిన నేతలు ఉన్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

# ఎలక్ట్రిక్ గ్రీన్ బస్సులను ప్రారంభించిన మంత్రులు

**హైదరాబాద్ - ప్రభాతసూర్యుడు :** హైదరాబాద్ ఎన్టీఆర్ మార్గ్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద టీఎస్ఆర్టీసీ ఎలక్ట్రిక్ గ్రీన్ మెట్రో ఎక్స్ ప్రెస్ బస్సుల ప్రారంభోత్సవం జరిగింది. ఈ ప్రారంభోత్సవానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ,, రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. తెలంగాణలో తొలిసారిగా పర్యావరణహితమైన ఎలక్ట్రిక్ నాన్ ఏసీ బస్సులను అందుబాటులోకి తెచ్చిన టీఎస్ఆర్టీసీ. ఈ బస్సుల్లో మహాలక్ష్మి పథకం వర్తింపు వుంటుంది. 12 మీటర్ల పొడవుగల ఈ బస్సుల్లో 35 సీట్ల సామర్థ్యం ఉంది. ఈ బస్సుకు ఒక్కసారి చార్జింగ్ చేస్తే 225 కిలోమీటర్ల వరకు ప్రయాణించే సౌలభ్యం ఉంది. 3 నుంచి 4 గంటల్లో ఫుల్ చార్జింగ్ అవుతుంది. బస్సుల్లో సెల్ ఫోన్ చార్జింగ్ సదుపాయం కూడా ఉంది.



# ఉప్పల్ నియోజకవర్గానికి పది కోట్లు మంజూరు

**సీఎం రేవంత్ కు ధన్యవాదాలు తెలిపిన బొంతు శ్రీదేవి**

**రంగారెడ్డి - ప్రభాతసూర్యుడు :** హైదరాబాద్ చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి ఆమె నివాసంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి 10 కోట్ల రూపాయలు మంజూరు చేసి కన్నతల్లి ప్రేమ చూపిస్తున్నాడని కొనియాడారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి ధన్యావాదాలు తెలిపారు. చర్లపల్లి డివిజన్ కు కోటి రూపాయలు మంజూరు అయ్యాయని తెలిపారు. ఈ నిధులతో చర్లపల్లి డివిజన్ లో రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సరఫరా తదితర అభివృద్ధి పనులకోసం వెచ్చించామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించారని దీని ద్వారా కోట్లాది మంది మహిళలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. అలాగే 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నారని ప్రజలకు ఎంతగానో మేలు చేస్తుందన్నారు. 5 లక్షలున్న ఆరోగ్యశ్రీని 10 లక్షలకు పెంచిన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం 99 రోజుల్లోనే పేదల పక్షపాతి అని



నిరూపించుకుందన్నారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీని ఖాళీ చేయడానికి కంకణం కట్టుకున్నామని కార్పొరేటర్ బొంతు శ్రీదేవి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కాప్రా కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి మాట్లాడుతూ ప్రతీ రోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడుపిస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తురన్నారు. కానీ బీఆర్ఎస్, విపక్షాలు మాత్రం అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నాయని ధ్వజమెత్తారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో రాత్రింబవళ్ళు కష్టపడి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిని గెలిపించుకోవాలని నాయకులు, కార్యకర్తలను కోరారు.

# ఆ మూడు సీట్లపై వార్

**హైదరాబాద్ - ప్రభాతసూర్యుడు :** లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో మూడు సెగ్మెంట్లకు అభ్యర్థుల ఎంపిక విషయంలో మంత్రులు సహా కాంగ్రెస్ అగ్రనేతల మధ్య మినీ వార్ నడుస్తోంది. తమకు నచ్చిన అభ్యర్థులకు టిక్కెట్లు ఇప్పించేందుకు అగ్రనేతలు లాబీయింగ్ చేస్తున్నట్లు సమాచారం. ఉదాహరణకు ఖమ్మం టికెట్ కోసం తీవ్ర లాబీయింగ్ జరుగుతోంది. ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి నందిని, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోదరుడు ప్రసాద్ రెడ్డి ఇప్పటికే ఈ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. నందిని, ప్రసాద్ లకు అధిష్టానం ఆమోదం పొందేందుకు విక్రమార్క, శ్రీనివాసరెడ్డిలు విశ్వప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.విక్రమార్క సోదరుడు మల్లు రవి కూడా టికెట్ పై కన్నేయడం గమనార్హం. ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా నియమితులైన రవి టికెట్ ఆశించడంతో తన పదవికి రాజీనామా చేశారు. నాగర్ కర్నూల్ సెగ్మెంట్ నుంచి పోటీ చేయాలనుకుంటున్నారు. ఇప్పుడు ఖమ్మం అభ్యర్థిని ఖరారు చేయడంలో పార్టీ రాష్ట్ర నాయకత్వం తీవ్ర ఒత్తిడికి లోనయ్యే పరిస్థితి ఉంది. ఒకవేళ మల్లు రవికి పార్టీ అనుమతి లభిస్తే ఖమ్మం టికెట్ కోసం నందినిని పరిగణనలోకి తీసుకునే అవకాశం లేదని సమాచారం. మూడు రిజర్వ్ సెగ్మెంట్లలో టిక్కెట్ల కేటాయింపులో కూడా కుల సమీకరణం ఉంది.నాగర్ కర్నూల్, వరంగల్, పెద్దపల్లి రిజర్వ్ స్థానాలు. నాగర్ కర్నూల్ టికెట్ మాల సామాజిక వర్గానికి చెందిన మల్లు రవికి కేటాయిస్తే మిగిలిన రెండు సెగ్మెంట్లను మాదిగ సామాజికవర్గ నేతలకు కేటాయించే అవకాశం ఉంది. మరోవైపు నాగర్ కర్నూల్ టికెట్ రేసులో మాజీ ఎమ్మెల్యే, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ కూడా ఉన్నారు. ఈ



మూడు రిజర్వ్ సెగ్మెంట్లలో టిక్కెట్ల కేటాయింపులో కూడా కుల సమీకరణం ఉంది.నాగర్ కర్నూల్, వరంగల్, పెద్దపల్లి రిజర్వ్ స్థానాలు. నాగర్ కర్నూల్ టికెట్ మాల సామాజిక వర్గానికి చెందిన మల్లు రవికి కేటాయిస్తే మిగిలిన రెండు సెగ్మెంట్లను మాదిగ సామాజికవర్గ నేతలకు కేటాయించే అవకాశం ఉంది.

టికెట్ ను మాదిగ సామాజిక వర్గానికి చెందిన సంపత్ కు పార్టీ కేటాయిస్తే పార్టీ మాల సామాజికవర్గ నేతలకు పెద్దపల్లి లేదా వరంగల్ టికెట్ దక్కే అవకాశం ఉంది.కరీంనగర్ సెగ్మెంట్ లో వెలమ నేతకు, రెడ్డి నేతకు మధ్య పోరు నడుస్తోంది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో హుస్నాబాద్ లో పొన్నం ప్రభాకర్ ను బరిలోకి దింపాలని పార్టీ భావించడంతో మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్ రెడ్డి ఆ టికెట్ ఆశించినా ఆమోదం లభిస్తుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు. అయితే ఆయనకు సీనియర్ నేత వెలిచాల జగపతిరావు కుమారుడు రాజేందర్ రావు నుంచి గట్టి పోటీ ఎదురుకానుంది. కరీంనగర్ సెగ్మెంట్ లో ఇతర సామాజిక వర్గాల నేతల కంటే వెలమ నేతలదే పైచేయి కావడంతో ఆసక్తికరంగా మారింది.

## కుప్పకూలిన 'తేజస్' యుద్ధ విమానం

మొదటిపేజీ తరువాయి..

బయటకు రావడంతో సురక్షితంగా బయటపడ్డారు. ప్రమాదానికి గల కారణాలు తెలుసుకునేందుకు ఈ ఘటనపై విచారణకు ఆదేశించినట్లు భారత వాయుసేన తెలిపింది. ఈ మేరకు ట్వీట్ చేసింది. కాగా, స్వదేశీ పరిజ్ఞానంతో భారత్ రూపొందించిన యుద్ధ విమానాల్లో 'తేజస్' ఒకటి. 2016లో దీన్ని వాయుసేనలోకి చేర్చారు. 2001లో తొలి టెస్ట్ ఫ్లైట్ మొదలు కాగా.. తేజస్ కూలిపోవడం ఇదే మొదటిసారని అధికారులు తెలిపారు.సింగిల్ సీటర్ ఫైటర్ జెట్ 'తేజస్'ను ఇండియన్ ఎయిర్ ఫోర్స్ లో 2016లో చేర్చారు. ట్విన్ సీటర్ ట్రైనర్ జెట్ ను సైతం ఎయిర్ ఫోర్స్ తో పాటు ఇండియన్ నేవీలోనూ వినియోగిస్తున్నారు. ఈ లైట్ కంబాట్ ఎయిర్ క్రాఫ్ట్ 'తేజస్'.. 4.5 జనరేషన్ మల్టీ రోల్ ఫైటర్ ఎయిర్ క్రాఫ్ట్. అఫెన్సివ్ ఎయిర్ సపోర్ట్ తీసుకునేలా, గ్రౌండ్ ఆపరేషన్స్ లో క్లోజ్ కంబాట్ సపోర్టును సమకూర్చేలా ఈ ఎయిర్ క్రాఫ్ట్ ను డిజైన్ చేశారు. ప్రస్తుతం భారత వాయుసేనలో 40 తేజస్ ఓఐ - 1 ఎయిర్ క్రాఫ్ట్స్ అందుబాటులో ఉన్నాయి. మరో 83 తేజస్ ఓఐ - 1 ఎయిర్ క్రాఫ్ట్స్ కొనుగోలు కోసం ఐఏఎఫ్ ఆర్డర్ చేసింది. 2025 నాటికి పాత కాలపు మిగ్ - 21 ఎయిర్ క్రాఫ్ట్ ల స్థానంలో లైట్ కంబాట్ ఎయిర్ క్రాఫ్ట్స్ 'తేజస్' మార్క్ - 1తో భర్తీ చేయాలని ఐఏఎఫ్ నిర్ణయించింది.

# ధరణి పోర్టల్ అక్రమాల పుట్ట

మొదటిపేజీ తరువాయి..



భూమలను కేటీఆర్ కుటుంబానికి బదలాయించారంటూ కీలక ఆరోపణలను కమిటీ సభ్యులు చేశారు. గత ప్రభుత్వం ఎవరినీ సంప్రదించకుండానే భూ రికార్డులను ప్రక్షాళన చేసిందంటూ కమిటీ పేర్కొంది. ఈ ప్రక్రియను దివాళా తీసిన ఓ కంపెనీకి అప్పగించారంటూ ఆక్షేపించిన ధరణి కమిటీ.. ఎక్కడా జరగని విధంగా భూ కుంభకోణం గత ప్రభుత్వ హయాంలో తెలంగాణలో జరిగిందని స్పష్టం చేసింది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కీలక పాత్ర పోషించిన అంశాల్లో ప్రధానమైనది ధరణి పోర్టల్. రైతులు ఎదుర్కొంటున్న భూ సంబంధిత సమస్యలను పరిష్కరించడానికి భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం అమల్లోకి తీసుకువచ్చిన ప్లాట్‌ఫామ్ ఇది. దీనిపై సుదీర్ఘకాలంగా వివాదం నడుస్తోంది. ధరణి పోర్టల్ వల్ల ఎన్నో అక్రమాలు చోటు చేసుకుంటున్నాయని, భూములు ఉన్న రైతుల తమ పేర్లను ఇందులో రిజిష్టర్ చేయించుకోలేకపోతున్నారే ఆరోపణలు వెల్లువెత్తాయి. తాము అధికారంలోకి వస్తే దీన్ని రద్దు చేస్తామంటూ ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి ప్రకటించారు.ప్రజా దర్బార్‌లోనూ దీనికి ఫిర్యాదులు భారీగా అందాయి. ఈ క్రమంలోనే ధరణి పోర్టల్ పనితీరుపై సీఎం రేవంత్ సమీక్షించారు. ఇప్పటి వరకు ధరణి పోర్టల్‌పై అందిన సమస్యలను క్రోడీకరించి వాటిని త్వరగా పరిష్కరించాలని భావించిన సీఎం రేవంత్ రెడ్డి.. దీని కోసం ప్రత్యేకంగా కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ అనేక అంశాలను పరిశీలించిన తరువాత ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యతను సంతరించుకుంది. కమిటీ చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నేతలు, ముఖ్యంగా కేటీఆర్ ఎలా స్పందిస్తారో చూడాలి.

# మోదీ మరోసారి!

మొదటిపేజీ తరువాయి..



చూడకపోవడంతో ఆ లోటును పూడ్చుకోడానికి ప్రయత్నాలు చేస్తోంది. అందులో భాగగానే ప్రధాని మోదీ ఈనెల 15 నుంచి 19 వరకు ఐదు దక్షిణాది రాష్ట్రాల్లో ఐదు రోజులపాటు శుడిగాలి పర్యటించి ప్రజలకు చేరువకానున్నారు. ఈ నెల 16, 18, 19 తేదీల్లో ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణ రాష్ట్రంలోని వివిధ చోట్ల ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. ఈ నెల 15 నుంచి 19 దాకా దక్షిణాది రాష్ట్రాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు మోదీ సమయం కేటాయించారు. ఇందులో భాగంగా ఈ మూడు తేదీల్లో మూడుచోట్ల పార్టీ పరంగా ఏర్పాటు చేయనున్న బహిరంగసభల్లో ఆయన ప్రసంగిస్తారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అప్పటికి ఎన్నికల షెడ్యూల్ వచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి అధికారిక కార్యక్రమాలు పెట్టుకోవడం లేదు. పూర్తి స్థాయి ఎన్నికల ప్రచారానికే సమయం కేటాయిస్తున్నారు.మోదీ పర్యటన సందర్భంగా జగిత్యాల, నాగర్‌కర్నూల్, మల్కాజిగిరిలలో సభల నిర్వహణకు రాష్ట్ర పార్టీ సన్నాహాలు ప్రారంభిస్తున్నట్టు పార్టీ నాయకులు తెలిపారు. . ఒక్కో చోట నిర్వహించే బహిరంగసభలో రెండు, మూడు లోక్‌సభ నియోజకవర్గాలు కవర్ అయ్యేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. జగిత్యాల సభలో నిజామాబాద్, కరీంనగర్, పెద్దపల్లి లోక్‌సభ స్థానాలు, నాగర్‌కర్నూల్ బహిరంగసభలో నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్, నల్లగొండ, మల్కాజిగిరి సభలో భువనగిరి, మల్కాజిగిరి, సికింద్రాబాద్ నియోజకవర్గాలు కవరయ్యేలా కార్యక్రమాన్ని పార్టీ నాయకులు సిద్ధం చేస్తున్నట్టు సమాచారం.

# ఎన్నికల నియమావళికి తూట్లు

## కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్.. నిబంధనలకు విరుద్ధంగా శంకుస్థాపనలు

**అబ్దుల్లాపూర్ మెట్ - ప్రభాత సూర్యుడు :** నాలుగేళ్ల పాలనలో గుర్తురాని అభివృద్ధి ఆర్భాటం, ఇప్పుడే గుర్తొచ్చిందో ఏమో తెలియదు కానీ, సరిగ్గా ఎన్నికల నియమావళి అమలులో ఉన్నప్పుడే పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ కి చెందిన కొందరు ప్రజాప్రతినిధులు, అధికారులు అభివృద్ధి శంకుస్థాపన కార్యక్రమాల్లో నిమగ్నమయ్యారు. పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధి 5వ వార్డులో 7 లక్షల 50 వేల రూపాయల నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు మంగళవారం స్థానిక కౌన్సిలర్ బొర్ర అనురాధ సురేష్ శంకుస్థాపన చేశారు. అభివృద్ధి కోసం ఈ స్థానిక కౌన్సిలర్ ప్రత్యేక అనుమతులు ఏవైనా పొంది ఉంటారేమోనని స్థానికులు ముక్కున వేలు వేసుకోక తప్పడం లేదు. మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి రాజీనామా చేయడంతో ఆ స్థానంలో ఖాళీ ఏర్పడింది. ఈ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం మార్చి 4న ఉప ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసింది. దీంతో తక్షణమే ఎన్నికల నియమావళి అమలులోకి వచ్చింది.



మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల నియోజకవర్గ శాసనమండలి పరిధిలోని మహబూబ్‌నగర్, నారాయణపేట, జోగులాంబ గద్వాల, నాగర్‌కర్నూల్, వనపర్తి, వికారాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని మహబూబ్ నగర్ కలెక్టర్ రవి నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.

### ఇదీ ఎన్నికల నియమావళి..

ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన 24 గంటల్లో ప్రభుత్వ కార్యాలయాలు, కూడళ్లలో రాజకీయ పార్టీల హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలు, పోస్టర్లు, బ్యానర్లు, జెండాలు, గోడ రాతలు లేకుండా చర్యలు తీసుకోవాలి. మోడల్ కోడ్ అఫ్ కండక్ట్ విషయంలో ఆర్డీవోలు నోడల్ అధికారులుగా వ్యవహరిస్తారు. కాగా స్థానిక సంస్థల సమావేశాల కోసం జిల్లా ఎన్నికల అధికారి అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. శంకుస్థాపనలు, ప్రారంభోత్సవం వంటి కార్యక్రమాలను వాయిదా వేయాల్సి ఉంటుంది. ప్రజాప్రతినిధులు ప్రభుత్వ వాహనాలను వ్యక్తిగతంగా, రాజకీయ కార్యక్రమాలకు వినియోగించరాదు. ప్రభుత్వ స్థలాల్లో రాజకీయ సమావేశాలు నిర్వహించడానికి వీల్లేదు. అలాగే అధికారులు, ఇతర అన్ని రకాల ఉద్యోగులు కూడా రాజకీయ నాయకులను కలవడం, రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొనడం నిషేధం. ఎవరైనా ఉద్యోగులు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నట్లు ఆధారాలు లభిస్తే వెంటనే సస్పెండ్ అవుతారు. ఎన్నికల ప్రచారాలు, రాజకీయ పార్టీల సమావేశాలను ఎస్ఎస్‌టీ, ఫ్లయింగ్ స్కాడ్ బృందాలు ఎప్పటికప్పుడు వీడియో తీసి ఎన్నికల సంఘానికి చేరవేస్తాయి. నియమావళి ఉల్లంఘనలు జరిగితే వెంటనే చర్యలు తీసుకునేలా అధికారులకు ఎన్నికల సంఘం ఆదేశిస్తుంది. అధికారులు కోడ్‌ను ఉల్లంఘిస్తే ఆర్‌పీ యాక్ట్ 129 ప్రకారం చర్య లు తీసుకోనున్నారు. నియమావళి ఉల్లంఘనకు సంబంధించిన సమస్యలుంటే జిల్లా ఎన్నికల అధికారులకు సమాచారం ఇవ్వాలి. అసెంబ్లీ ఎన్నికల్లో మాదిరిగానే ఈ ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుంది కాబట్టి ఎన్నికల నియమావళికి విరుద్ధంగా శంకుస్థాపనలు చేసిన స్థానిక కౌన్సిలర్ పై, అందుకు సహకరించిన మున్సిపాలిటీ అధికారులపై నోడల్ అధికారి ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి మరి.



RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

## బాసర స్టేషన్ లో రైల్వే ప్రాజెక్టులు ప్రారంభం

నిర్మల్ జిల్లా - ప్రభాతసూర్యుడు :
బాసర రైల్వే స్టేషన్ లో వికసిత్ భారత్ కార్యక్రమం లో భాగంగా 85 వేల కోట్లకు పైగా రైల్వే ప్రాజెక్టు లను, వన్ స్టేషన్ - వన్ ప్రోడక్ట్ స్థాల్ లతో పాటు వందే భారత్ రైల్ల ను వర్చువల్ పద్దతి ద్వారా ఢిల్లీ నుండి ప్రధాని మోదీ, కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రారంభించారు. బాసర రైల్వే స్టేషన్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమం లో పాల్గొన్న మండల ఎంపిపి సునీత విశ్వనాత్ పటేల్, ఇంచార్జి ఎంపిడిఓ అశోక్, ఎంపిటిసి -2 ఉమారాని రమేష్, రైల్వే స్టేషన్ మేనేజర్ రవీందర్, బిజేవైయం జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్నాల సాయినాథ్ పటేల్, పాల్గోన్నారు.



# సంపాదకీయమ్..

## ఇటు కూడికలు... అటు తీసివేతలు


సార్వత్రిక ఎన్నికల్లో కత్తులు దూస్తున్న ఎన్డీఏ, ఇండి-కూటముల్లో పరస్పర భిన్నమైన వాతావరణం కనిపిస్తోంది. ఎన్డీఏలో చేరికల పర్వం కొనసాగుతుంటే, ఇండి కూటమి నుంచి ఒక్కొక్కరుగా జారుకుంటున్నారు. బిహార్ సీఎం నితీశ్ కుమార్ విపక్ష కూటమి వీడి ఎన్డీఏలో చేరడం ఆ కూటమికి శరాఘాతంగా మారింది. తాజాగా పశ్చిమ బెంగాల్‌లో కాంగ్రెస్ పార్టీకి సీట్లు ఇచ్చే ప్రసక్తే లేదంటూ మమత బెనర్జీ బాంబు పేల్చారు. ఆమ్ ఆద్మీ పార్టీతో ఢిల్లీ సహా ఇతర రాష్ట్రాల్లో పొత్తు కుదిరినా.. పంజాబ్‌లో మాత్రం సాధ్యం కాలేదు. కమ్యూనిస్టులతో కేరళలో వైరం, బయట స్నేహం అన్నట్టుగా కాంగ్రెస్ కలహాల కాపురం సాగిస్తోంది. మొత్తంగా విపక్ష కూటమిలో అనేక లోపాలు కనిపిస్తున్నాయి. ఉమ్మడి ఎజెండా, ప్రధాని అభ్యర్థిని ప్రకటించకపోవడం ప్రతికూలాంశాలు కాగా.. అనైక్యత, పరస్పర అపనమ్మకం కూడా ఆ కూటమిలో చాలా ఎక్కువగా కనిపిస్తోంది. మోదీని గద్దె దించడమే తమ లక్ష్యం అన్నట్టుగా వ్యవహరిస్తోంది తప్ప.. తాము గద్దెనెక్కితే ఏం చేస్తామన్నది ప్రజలకు చెప్పలేకపోతోంది. గత పదేళ్లలో ఎన్డీఏ పాలనలో దేశంలో మౌలిక వసతులతో పాటు వివిధ రంగాల్లో జరిగిన అభివృద్ధి, మెరుగుపడ్డ ఆర్థిక వ్యవస్థ, ప్రపంచ దేశాల్లో పెరిగిన ప్రతిష్ట, పరపతి, చివరి వరుసలో ఉన్న లబ్దిదారుడి వరకు చేరుతున్న సంక్షేమం, ఉచిత రేషన్ సహా అనేకాంశాలు ఆ కూటమికి బలాలుగా మారాయి. ఆర్టికల్ 370 రద్దు, అయోధ్య రామ మందిర నిర్మాణం వంటి చర్యలతో ఇచ్చిన హామీలను ఎలాగైనా సరే అమలు చేస్తుందన్న నమ్మకాన్ని పెంచాయి. దేశం కోసం కఠిన నిర్ణయాలు తీసుకోగలదు అన్న విశ్వాసాన్ని కల్గించాయి. దీంతో మళ్లీ ఈసారి గెలిచేది బీజేపీయేనన్న భావన దేశవ్యాప్తంగా అనేక రాజకీయ పార్టీల్లో పెరిగింది. అందుకే అన్ని పార్టీల చూపు ఆ వైపే ఉంది.ఐదేళ్ల క్రితం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ దేశవ్యాప్తంగా సొంతంగానే 303 సీట్లు సాధించింది. కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలతో కూడిన భారతదేశ దక్షిణ ప్రాంతంలో మొత్తం 129 సీట్లు ఉన్నాయి. వీటిలో కర్ణాటక, తెలంగాణలో మినహా మరెక్కడా బీజేపీ గత ఎన్నికల్లో ఒక్క సీటు కూడా సాధించలేకపోయింది. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళలో అసలు ఖాతాయే తెరవలేదు. ఈ రాష్ట్రాల్లో బీజేపీ సంస్థాగతంగా బలంగా లేకపోవడంతో ఘోర పరాజయం చవిచూడాల్సి వచ్చింది. ఈ ఐదేళ్లలో తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో పార్టీ పరిస్థితి కాస్త మెరుగుపడినప్పటికీ.. ఒంటరిగా పోటీ చేసి గెలుపొందే బలం లేదు. ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ పరిస్థితిలో మార్పు లేదు. బిహార్, ఒడిశా వంటి రాష్ట్రాల్లో బీజేపీ బలంగానే ఉన్నప్పటికీ.. వీలైనన్ని ఎక్కువ సీట్లు గెలుపొందాలంటే సొంత బలం మాత్రమే సరిపోదని కాషాయదళం భావిస్తోంది. ఈ పరిస్థితుల్లో ఆయా రాష్ట్రాల్లో బలంగా ఉన్న పార్టీలతో పొత్తుల ద్వారా ప్రయోజనం పొందవచ్చని, సొంతంగా కొన్ని సీట్లతో పాటు మిత్రపక్షానికి వచ్చే సీట్లు ఎన్డీఏ కూటమికి అదనపు బలాన్ని ఇస్తాయని కమలనాథులు అంచనా వేస్తున్నారు. అంతేకాదు.. తమ పాతమిత్రులను ప్రత్యర్థి వర్గంలో ఉంచడం వల్ల నష్టమే తప్ప లాభం లేదని కూడా భావిస్తున్నారు.ఉత్తర్ ప్రదేశ్‌లో అప్నాదళ్, రాష్ట్రీయ లోక్‌దళ్ వంటి పార్టీలకు కొన్ని సామాజికవర్గాల్లో మద్దతు ఉంది. అయితే కేవలం వారి మద్దతుతోనే ఎన్నికల్లో గెలుపొందడం సాధ్యం కాదు. అందుకే ఆ పార్టీ బీజేపీతో కలిసి నడిస్తే.. ఒకట్రెండు సీట్లు, వాటిని గెలిపించుకుంటే కేంద్ర మంత్రివర్గంలో చోటు లభిస్తోంది. ఈ చిన్న పార్టీని కలుపుకోవడం వల్ల కనీసం 2-3 శాతం ఓట్లు బీజేపీకి కూడా అదనంగా వచ్చి చేరుతున్నాయి. స్వల్ప తేడాతో విజయం తారుమారయ్యే పరిస్థితుల్లో ఒక్క ఓటు కూడా కీలకమే. 2019 సార్వత్రిక ఎన్నికల్లో యూపీలో బీజేపీ స్కోర్ తగ్గడం ఆర్ఎల్డీ పాత్ర ఉంది. రాష్ట్రం మొత్తం జనాభాలో జాట్ల సంఖ్య కేవలం 3 శాతమే అయినప్పటికీ.. పశ్చిమ యూపీలోని 6 జిల్లాల్లో వారి జనాభా 10 శాతం వరకు ఉంది. జాట్ల ప్రాబల్యం ఎక్కువగా ఉన్న పశ్చిమ యూపీలోనే బీజేపీ సీట్లు కోల్పోయింది. అందుకే చిన్న పార్టీలనైనా సరే బీజేపీ కలుపుకుంటూ మందుకు సాగుతోంది. మిషన్ 400 ప్లస్ సాధనలో ఈ పార్టీలతో దోస్తీ అవసరమేనని కమలనాథులు భావించారు.సాధారణంగా ఏ రాజకీయ పార్టీ అయినా ఇతరులతో కలిసి అధికారంలో భాగం పంచుకోవడం కంటే సొంతంగా బలపడి గెలుపొందాలని చూస్తుంది. ఇందుకు భారతీయ జనతా పార్టీ కూడా మినహాయింపు కాదు. ఈ దిశగా ఆ పార్టీ చేసిన ప్రయత్నాలు కొన్ని చోట్ల ఫలించినా.. మరి కొన్ని చోట్ల ఆశించిన ఫలితాలు ఇవ్వలేదు. మహారాష్ట్రలో చిరకాల మిత్రపక్షం శివసేనతో కలిసి సాగించిన ప్రయాణంలో ఆ రాష్ట్రంలో ఒకప్పుడు శివసేన పెద్దన్న పాత్ర పోషిస్తే.. ఆ పార్టీ సర్దుబాటు చేసిన సీట్లలో బీజేపీ పోటీ చేసేది. కాలక్రమంలో బీజేపీ సొంతంగా బలపడేకొద్దీ శివసేనతో విబేధాలు పెరిగాయి. అసెంబ్లీ ఎన్నికల్లో చెరిసగం సీట్లలో పోటీ చేసినప్పుడు బీజేపీ ఎక్కువ సీట్లలో గెలుపొంది, శివసేన తక్కువ సీట్లకు పరిమితం కావడంతో ఈ అంతరం మరింత పెరిగింది. చివరకు పొత్తు ధర్మాన్ని కాదని శివసేన ప్రతిపక్షాలతో చేతులు కలిపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం, ఆ శివసేన చీల్చి బీజేపీ మళ్లీ ప్రభుత్వాన్ని హస్తగతం చేసుకోవడం అందరికీ తెలిసిన విషయాలే. ఈ ఘటనల తర్వాత బీజేపీ ఆ రాష్ట్రంలో పెద్దన్న పాత్రకు ఎదిగింది. త్వరలో జరగనున్న లోక్‌సభ ఎన్నికల్లో మూడింట రెండొంతుల సీట్లు బీజేపీ పోటీ చేస్తుండగా.. మిగతా స్థానాల్లో శివసేన, ఎన్సీపీ చీలిక వర్గాలు పోటీ చేసేలా సర్దుబాటు ఒప్పందం కుదిరింది. ఈ తరహా పరిస్థితులు మరికొన్ని రాష్ట్రాల్లోనూ చోటుచేసుకున్నాయి. మొత్తంగా వేర్వేరు కారణాలు, వేర్వేరు సాకులతో బీజేపీతో జట్టుకట్టిన పార్టీలు ఒక్కొక్కటిగా దూరమవుతూ వచ్చాయి.

## కారు... బేజారు..



హైదరాబాద్ - ప్రభాతసూర్యుడు :
ఓడలు బండ్లవుతాయి.. బండ్లు ఓడలవుతాయి అనే సామెత తెలంగాణలో భారత రాష్ట్ర సమితి(బీఆర్ఎస్) విషయంలో నూటికి నూరుపాళ్లు నిజమవుతోంది. తెలంగాణ ఉద్యమ పార్టీగా ఇక్కడి ప్రజలు ఆ పార్టీని అక్కున చేర్చుకున్నారు. రెండు దశాబ్దాలపాటు ఆదరించారు. అయితే తెలంగాణ ఉద్యమ సమయంలో బాగానే ఉన్న నేతలు అధికారంలోకి వచ్చాక మారిపోయారు. కేసీఆర్ సార్ అయితే పూర్తిగా మారిపోయారు. తెలంగాణ ప్రజలను మరిచారు. నిరుద్యోగులను గాలికి వదిలేశారు. ఇక రాచరిక పాలనకు తెర తీశారు. తాము ఎంత చెబితే అంత అన్నట్లు వ్యవహరించారు. తమను ప్రశ్నించేవాడు ఉండొద్దని ప్రతిపక్షం లేకుండా చేశారు. తెలంగాణలో 2014లో గెలిచినప్పుడు కాంగ్రెస్, టీ డీపీ, చివరకు కమ్యూనిట్లు ఎమ్మెల్యేను కూడా బీఆర్ఎస్‌లో కలుపుకున్నారు. 2018లో గెలిచిన తర్వాత కూడా అదే విధానం అవలంబించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీ ఫిరాయింపులను వ్యతిరేకించిన కేసీఆర్.. అధికారంలోకి వచ్చాక ఫిరాయింపులనే ఎక్కువగా ప్రోత్సహించారు. అవసరం లేకున్నా ఎమ్మెల్యేలను పార్టీలో చేర్చుకున్నారు.పదేళ్లు కేసీఆర్ తీరును పరిశీలిస్తూ వచ్చిన తెలంగాణ ప్రజలు 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు అస్త్రంతో ఇంటికి పంపించారు. కేసీఆర్ భాషలో చెప్పాలంటే.. ఫిరాయింపులను ప్రోత్సహించిన గులాబీ పార్టీని చీరి చింతకు కట్టారు. కేవలం 39 ఎమ్మెల్యేలకు పరిమితం చేశారు. దీంతో మొన్నటి వరకు వెలుగు వెలిగిన బీఆర్ఎస్ ఇప్పుడు గడ్డు పరిస్థితి ఎదుర్కొంటోంది. ఒకవైపు పార్లమెంటు ఎన్నికలకు సమయం దగ్గర పడుతోంది. ఈ సమయంలో గులాబీ నేతలు ఆ పార్టీకి గుడ్‌బై చెబుతున్నారు. ఒక్కొక్కరుగా పార్టీ వీడుతున్నారు. ఇది పార్టీ అధినేతను ఆందోళనకు గురిచేస్తోంది. నిన్న మొన్నటి వరకు బలం, బలగం అనుకున్న నాయకులే ఇప్పుడు పక్క చూపులు చూస్తున్నారు.బీఆర్ఎస్‌కు చెందిన ముగ్గురు సిట్టింగ్ ఎంపీలు ఇప్పటికే పార్టీని వీడారు. పెద్దపల్లి ఎంపీ వెంకటేశ్‌నేత, నాగర్‌కర్నూల్ ఎంపీ రాములు, జహీరాబాద్ ఎంపీ బీబీ.పాటిల్ బీజేపీలో చేరారు. మాజీ ఎమ్మెల్యేలు, సీనియర్ నాయకులు, జెడ్పీ చైర్మన్లు, మున్సిపల్ చైర్మన్లు కూడా కాంగ్రెస్‌లో చేరారు. తాజాగా మాజీ ఎమ్మెల్యేలు సైదిరెడ్డి, జలగం వెంకట్రావు, మాజీ ఎంపీలు సీతారాం నాయక్, గొడెం నగేశ్ బీజేపీలో చేరారు. దీంతో గులాబీ బాస్‌కు ఊహించని షాక్ తగిలింది.పదేళ్లు పార్టీలో ఉండి పదవులు అనుభవించిన నేతలు ఒక్కొక్కరుగా పార్టీని వీడుతున్నా? అధినే కేసీఆర్, వర్కింగ్‌ప్రెసిడెంట్ కేటీఆర్, సీనియర్ నేత హరీశ్‌రావు నోరు మెదపడం లేదు. 2023 అసెంబ్లీ ఎన్నికల ముందు వరకు తాము వద్దనుకున్న వాళ్లే పార్టీ వీడుతున్నారని అహంకారపు మాటలు మాట్లాడారు. ఇప్పుడు మాత్రం మౌనం పాటిస్తున్నారు. పార్టీ మారుతున్నవారిని అడ్డుకునే ప్రయత్నం కూడా చేయడం లేదు. మారుతున్న రాజకీయ పరిణామాలతో బీఆర్ఎస్ మనుగడకే ముప్పు తప్పదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. పార్టీ పెద్దలకు అత్యంత సన్నిహితంగా ఉండే సైదిరెడ్డి, జలగం వెంకట్రావు, సీతారాంనాయక్ వంటి సీనియర్లు పార్టీ వీడడంతో ఆ పార్టీకి లోక్‌సభ ఎన్నికల్లో అభ్యర్థులే కరువయ్యారు. 17 స్థానాల్లో పోటీ చేసే పరిస్థితి లేకపోవడంతో బీఎస్పీతో పొత్తుకు దిగజారిపోయారు గులాబీ బాస్. మరి ఎన్నికల తర్వాత పార్టీ పరిస్థితి మరింత దిగజారే అవకాశం ఉందని, ప్రతిపక్ష హోదా కూడా కోల్పోవడం ఖాయమని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

**తెలంగాణలో 2014లో గెలిచినప్పుడు కాంగ్రెస్, టీ డీపీ, చివరకు కమ్యూనిట్లు ఎమ్మెల్యేను కూడా బీఆర్ఎస్‌లో కలుపుకున్నారు. 2018లో గెలిచిన తర్వాత కూడా అదే విధానం అవలంబించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీ ఫిరాయింపులను వ్యతిరేకించిన కేసీఆర్.. అధికారంలోకి వచ్చాక ఫిరాయింపులనే ఎక్కువగా ప్రోత్సహించారు. అవసరం లేకున్నా ఎమ్మెల్యేలను పార్టీలో చేర్చుకున్నారు.పదేళ్లు కేసీఆర్ తీరును పరిశీలిస్తూ వచ్చిన తెలంగాణ ప్రజలు 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు అస్త్రంతో ఇంటికి పంపించారు.**



## కబ్జాలకు పాల్పడుతున్న ఎంపీపీ భర్త అండ్ కోపై చర్యలు తీసుకోవాలి

### తాజా మాజీ సర్పంచ్ భర్త కొర్ర రాధాకృష్ణ ఫిర్యాదు

రంగారెడ్డి - ప్రభాత సూర్యుడు :
పట్టా వ్యవసాయ భూమిలో దౌర్జన్యంగా కబ్జాలకు పాల్పడుతున్న అబ్దుల్లాపూర్ మెట్ మండల ఎంపీపీ భర్త బుర్ర మహేందర్ గౌడ్, అనుచరులపై చర్యలు తీసుకోవాలని జాఫర్ గూడ తాజా మాజీ సర్పంచ్ భర్త కొర్ర రాధాకృష్ణ అబ్దుల్లాపూర్ మెట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. మండల పరిధిలోని బాటసింగారం గ్రామ రెవిన్యూ పరిధి సర్వే నెంబర్ 10/22/ఆ లో తనకు చెందినటు వంటి 0.25 గుంటల వ్యవసాయ భూమిని ఎలాంటి సంబంధం లేనటువంటి స్థానిక ఎంపీపీ భర్త బుర్ర మహేందర్ గౌడ్ మరియు అతని అనుచర సభ్యులు తనకు చెందినటు వంటి భూమిలోకి అక్రమంగా ప్రవేశించి హద్దులు చెరిపి, రాత్రికి రాత్రే నిర్మాణాలు చేపడుతున్నారని, అదేమిటని ప్రశ్నించిన తనపై బెదిరిస్తూ, దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. ఇట్టి విషయం న్యాయ స్థానంలో విచారణలో ఉందని, దీనిపై పోలీసులు తనకు న్యాయం చేయాలని కొర్ర రాధాకృష్ణ కోరారు.

## ౨౦ వేల మంది రైతులకు లబ్ధి



హైదరాబాద్ - ప్రభాతసూర్యుడు :
కేంద్రం తెలంగాణ రైతులకు గుడ్ న్యూస్ చెప్పింది. సౌర విద్యుత్ వినియోగం పెంచేందుకు ఇప్పటికే పీఎం సూర్యఘర్ యోజనను తీసుకువచ్చిన కేంద్రం ఈ పథకంలో కోటి ఇళ్లకు 300 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇవ్వాలని నిర్ణయించింది. ఈ పథకానికి ఇటీవలే రూ.74 వేల కోట్లు కేటాయించింది. ఇక తాజాగా తెలంగాణలో వ్యవసాయానికి కూడా సౌర విద్యుత్ వినియోగించుకునేలా మరో పథకానికి శ్రీకారం చుట్టింది. పథకం పాతదే అయినా.. తెలంగాణలో దీని ద్వారా 20 వేల మంది రైతులకు లబ్ధి చేకూర్చేందుకు ముందుకు వచ్చింది. వ్యవసాయానికి సోలార్ పవర్ అందించేందుకే కేంద్రం పీఎం కుసుమ్ యోజన పథకం అమలు చేస్తోంది. ఈ ఏడాది తెలంగాణలో ప్రయోగాత్మకంగా 20 వేల వ్యవసాయ మోటార్లకు సౌర విద్యుత్ ఏర్పాటుకు రాయతీ కల్పిస్తామని కేంద్రం తెలిపింది.తెలంగాణలో 29 లక్షల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. వీటికి రోజుకు 10 కోట్ల యూనిట్ల కుపైగా విద్యుత్‌ను డిస్కంలు సరఫరా చేస్తున్నాయి. దీనిని తగ్గించి సౌర విద్యుత్‌ను పెంచేందుకు కేంద్రం ప్రయోగాత్మకంగా పీఎం కుసుమ్ అమ లుకు ముందుకు వచ్చింది.పీఎం కుసుమ్ పథకంలో కాంపొనెంట్ సి విభాగం కింద ఒక్కో బోరుకు 5 కిలోవాట్ల సామర్థ్యంతో సౌర ఫలకలను ఏర్పాటు చేయా లని నిర్ణయించింది. ఇందుకు అయ్యే వ్యయంలో రైతులకు 30 శాతం రాయితీ ఇస్తామని కేంద్రం తెలిపింది. ఇప్పటికే బోర్ల వద్ద సోలార్ విద్యుత్ ఏర్పాటు చేసుకున్న వారికి కూడా ఈ పథకం వర్తింపజేస్తారు. 30 శాతం రాయితీ ఇస్తారు. వీటి నుంచి ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను లైన్‌కు అనుసంధానించి నెట్ మీటర్ ఏర్పాటు చేస్తారు. బోరుకు ఉపయోగించిన విద్యుత్ యూనిట్లను తీసివేసి మిగతా మొత్తానికి యూనిట్‌కు రూ.3.13 చొప్పున రైతులకు తిరిగి చెల్లిస్తుంది.బోరు మోటార్ వద్ద ఏర్పాటు చేసుకునే 5 కిలోవాట్ల సోలార్ విద్యుత్ యూనిట్‌కు రూ.2.5 లక్షల వరకు ఖర్చవుతుంది. ఇందులో 30 శాతం అంటే రూ.75 వేల వరకు కేంద్రం రాయితీ ఇస్తుంది. మిగతా రూ.1.75 లక్షలను రైతులు భరించాల్సి ఉంటుంది. రైతులను సోలార్‌వైపు మళ్లించేందుకు రాష్ట్రం కూడా కొంత రాయితీ ఇవ్వాలని కేంద్రం సూచించింది. రాష్ట్రం 20 శాతం రాయితీ ఇస్తే మొత్తంగా 50 శాతం సబ్సిడీ వస్తే రైతులు ఏర్పాటు చేసుకునే అవకాశం ఉంటుంది..తెలంగాణలో ప్రస్తుతం వ్యవసాయానికి రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా కరెంటు ఇస్తోంది. ఈ నేపథ్యంలో రైతులు సోలార్ పవర్‌కు ఖర్చు పెట్టడానికి ముందుకే వచ్చే అవకాశం తక్కువ. అయితే ఆసక్తి, ఆర్థిక స్థోమత ఉన్నవారు ముందుకు వస్తే వారిని ప్రోత్సహించాలని కేంద్రం భావిస్తోంది. ఉత్తర తెలంగాణలో 38 ప్రాంతాల్లో ఇప్పటికే 5 వేల మంది రైతులు సోలార్ యూనిట్ల ఏర్పాటుకు ఆసక్తి చూపుతున్నట్లు టీఎస్ రెడ్కో గుర్తించింది. వీరికి కేంద్రం ఇచ్చే రాయితీ పోను మిగతా సొమ్ము రుణంగా ఇవ్వడానికి గ్రామీణ విద్యుదీకరణ సంస్థ ముందుకు వచ్చింది. ఈనేపథ్యంలో సబ్‌స్టేషన్ల వారీగా సోలార్ యూనిట్ ఏర్పాటు చేసుకునే రైతులను గుర్తించా లని డిస్కంలను కోరిందిమూడేళ్లుగా కాళేశ్వరం నీటిని ఎత్తిపోయడంతో గోదావరి ఏడాది పొడవునా సజీవంగా కనిపించింది. సమీపంలోని గ్రామాలు, పట్టణాల్లో భూగర్భ జలాలు పైకొచ్చాయి. తాగు, సాగునీటికి ఎలాంటి ఇబ్బందులు ఉండేవి కావు. ప్రస్తుతం గోదావరి ఎడారిని తలపిస్తోంది. దీంతో భూగర్భ జలాలు అడుగంటి పంటలు ఎండుతున్నాయి. మరోవైపు తాగునీటికి కూడా తిప్పలు తప్పేలా లేవు.



## ఫోన్ ట్యాపింగ్ కేసులో డీఎస్పీ ప్రణీత్ రావు అరెస్ట్

మొదటిపేజీ తరువాయి..
ప్రకారం వివిధ కేసులు నమోదు చేశారు.ప్రణీత్ రావ్ ఎవరి ఫోన్లను ట్యాప్ చేశాడో తెలుసుకునేందుకు.. వాట్సాప్ చాటింగ్, కాల్ డీటెయిల్స్, డేటా రీట్రీవ్ చేస్తున్నారు. గత ఃఖీా ప్రభుత్వ హయాంలో ప్రతిపక్ష నేతల ఫోన్లను ట్యాపింగ్ చేసినట్లు ప్రణీత్‌రావ్‌పై ఆరోపణలు నేపథ్యంలో.. ఆయనతో పాటు పలువురి కేసులు నమోదు చేశారు అధికారులు. ముఖ్యంగా ప్రణీత్‌రావు ఎవరి ఫోన్లు ట్యాపింగ్ చేసాడనే కోణంలో కీలక సమాచారాన్ని రాబడుతున్నారు పోలీసులు. ప్రణీత్‌రావుకు సహకరించిన అధికారుల పాత్రపైనా విచారణ జరుగుతోంది.ప్రణీత్‌రావుకు సహకరించిన అధికారులకు నోటీసులు ఇచ్చి.. విచారణ జరపనున్నారు పంజాగుట్ట పోలీసులు. ఈ కేసులో ప్రణీత్‌రావు కేసును సీఐడీకి లేదా సిట్‌కు బదిలీ చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రణీత్ రావు ట్యాప్ చేసిన ఫోన్లలో అత్యంత కీలకమైన విషయాలు ఉన్నాయని.. చెబుతున్నారు. ఎన్నికల సమయంలో ఎవరైనా ప్రతిపక్ష నేతలు డబ్బులు తరలిస్తే.. ఆ విషయం ట్యాపింగ్ ద్వారా తెలుసుకుని.. ప్రణీత్ రావు .. పోలీసు బృందాలకు సమాచారం ఇచ్చేవారు. వారు పట్టుకునేవారు. గతంలో పెద్ద ఎత్తున విపక్షాలకు చెందిన వారి నగదు మాత్రమే పట్టుబడేదని కాంగ్రెస్ నేతలు గుర్తు చేస్తున్నారు. ప్రణీత్‌రావు భారీగా ఆస్తులు కొనుగోలు చేసినట్టు గుర్తించారు.

## టీసేఫ్ యాప్ ప్రారంభం

హైదరాబాద్, - ప్రభాతసూర్యుడు :
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టీ సేఫ్ అనే యాప్ ను ఆవిష్కరించారు. మహిళల ప్రయాణ భద్రత కోసం ఈ యాప్‌ను రూపొందించినట్లుగా సీఎం చెప్పారు. అన్ని రకాల మొబైల్ ఫోన్లకు ఇది అనుకూలంగా ఉంటుందని.. ఈ యాప్ ద్వారా మహిళల ప్రయాణ భద్రతను పోలీసులు పర్యవేక్షిస్తూ ఉండవచ్చని సీఎం చెప్పారు. తెలంగాణ సచివాలయంలో ఈ యాప్ ప్రారంభ కార్యక్రమం జరిగింది. ఈ సమావేశంలో మంత్రులు, సీఎస్, డీజీపీ సహా అధికారులు పాల్గొన్నారు.రేవంత్ రెడ్డి వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రారంభోత్సవంలో వర్చువల్ గా పాల్గొన్నారు. సికింద్రాబాద్ - విశాఖపట్నం మధ్య కొత్త వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రధానమంత్రి మంగళవారం (మార్చి 12) వర్చువల్‌గా ప్రారంభించారు. తెలంగాణ సచివాలయం నుంచే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సీఎస్ శాంతి కుమారి సహా పలువురు ఉన్నతాధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

Printed, Published and Owned by CHERUKU UPENDAR, Printed at Akshaya Printers, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, EDITOR CHERUKU UPENDAR, PUBLICATION at HAMSA PUBLICATIONS, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, E-mail: upendrabbk@gmail.com, RNI:TELTEL12215